01-07-2025
మంగళవారం
మల్కాజిగిరి
jayabherinews
JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 271 | పేజీలు : 8 | వెల : 5
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



# అంతా గందరగోళం

## పటాన్ చెరు పారిశ్రామిక వాడలో భారీ అగ్నిప్రమాదం

- పటాన్ చెరు పారిశ్రామిక వాడలో భారీ అగ్నిప్రమాదం
- 10 మంది మృతి.. 26 మందికి గాయాలు.. ఐజీ సత్యనారాయణ
- పేలుడు స్థలాన్ని పరిశీలించాన మంత్రి దామోదర రాజనర్సింహ
- ఘటన విచారకరం.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.50 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్.. మాజీమంత్రి హరీశ్ రావు

**జయభేరి, హైదరాబాద్, జూన్ 30:**

పటాన్ చెరులోని ఓ పారిశ్రామిక వాడలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. పాశమైలారం లోని సీగాచి కెమికల్స్ కంపెనీలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి కార్మికులు 100 మీటర్ల వరకు ఎగిరిపడ్డారని సమాచారం. పేలుడు ధాటికి షెడ్డూ కూలిపోయింది. ఈ ప్రమాదంలో 10 మంది వరకు కార్మికులు మృతిచెందినట్లు తెలుస్తోంది. మరో 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు తరువాత అక్కడ పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది పాశమైలారంలో ఘటనా స్థలానికి చేరుకుని మంటల్ని ఆర్పివేసేందుకు యత్నిస్తున్నారు. గాయపడిన వారిని చికిత్స అందించేందుకు సమీపంలోని ఆసుపత్రికి తరలిస్తున్నారు. రియాక్టర్ పేలడంతో ప్రమాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. ఆ సమయంలో కంపెనీలో ఎంత మంది

...మిగతాది 2 లో



సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలోని ఒక రసాయన పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంపై ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం అందించాలని ఆదేశించారు.

# అంగన్‌వాడీలు దేశానికి రోల్‌మోడల్

## మొబైల్ అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు



**తెలంగాణ అంగన్‌వాడీలు దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచేలా తీర్చిదిద్దాలని.. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీలకు వచ్చే పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు అయిదేళ్ల వరకు వారికి పూర్వ ప్రాథమిక విద్యను అందించి నేరుగా ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లేలా చూడాలని సూచించారు.**

**జయభేరి, హైదరాబాద్ :**

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారిత శాఖలపై మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ గౌడ్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. “అంగన్‌వాడీలకు నూతన భవనాలు నిర్మించే విషయంలో అధునాతన సాంకేతికతను వినియోగించుకోవాలి. పిల్లల అవసరాలకు తగినట్లు కంటైనర్లతో డిజైన్ చేయించే అంశాన్ని అధ్యయనం చేయాలి. సోలార్ ప్లేట్లు, బ్యాటరీ బ్యాక ప్‌తో కంటైనర్ అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేస్తే తక్కువ వ్యయం, ఎక్కువ సౌకర్యం ఉంటుంది. ఈ అంశంపై ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో ఉన్న కంటైనర్ కేంద్రాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలి. అంగన్‌వాడీ కేంద్రాల్లోని ప్రతి పిల్లవానికి పౌష్టికాహారం అందించాలి. ఇందుకు ఎన్జీవోల సేవలు వినియోగించుకోవాలి. బాలామృతం ప్లస్‌ను పెద్ద మొత్తంలో ఇచ్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలి. కర్ణాటకలో జొన్న రొట్టెలను వినియోగిస్తున్నందున పౌష్టికాహార నిపుణులతో చర్చించి వాటిని

...మిగతాది 2 లో




**జయభేరి, న్యూఢిల్లీ, జూన్ 30:**

పాత వాహనాలు ఉన్న యజమానులకు ఇదో బ్యాడ్ న్యూస్. ఇది వరకే ఈ బ్యాడ్ న్యూస్ ని కేంద్రం ప్రకటించినా, మధ్యలో మనసు మార్చుకుంటుందేమో అని అనుకున్నారంతా. కానీ అలాంటిదేమీ లేదు. జులై 1 నుంచి పాతవాహనాలున్న యజమానులకు కష్టాలు మొదలైనట్టే. ఎందుకంటే వాటికి పెట్రోల్, డీజిల్ పోయొద్దని బంకుల యజమానులకు ఆదేశాలు జారీ అయ్యాయి. జులై 1 నుంచి అవి కచ్చితంగా అమలు కావాల్సిందేనని తేల్చి చెప్పింది కేంద్రం. దీంతో హడావిడి మొదలైంది. పాత వాహనం అంటే ఏంటి..? కొత్త వాహనం అంటే సీల్డ్ బండి, మరి పాత వాహనం అంటే..? ఎన్నాళ్ల పాతవాహనం, ఎన్ని కిలోమీటర్లు తిరిగిన వాహనం. ఇక్కడ పాత వాహనానికి రెండు అర్థాలు చెప్పింది కేంద్రం. డీజిల్ వాహనం అయితే కొని పదేళ్లు దాటి ఉండాలి, పెట్రోల్ వాహనం అయితే పదిహేనేళ్లు అయి ఉండాలి. అలాంటి వాహనాలను పాత వాహనం అంటారని నిర్వచనం ఇచ్చింది. అలాంటి వాహనాలకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం నింపొద్దని ఆదేశాలు జారీ చేసింది.

...మిగతాది 2 లో



# ఎమ్మెల్యేలకు వార్నింగ్

**జయభేరి, విజయవాడ, జూన్ 30:**

సొంత పార్టీ ఎమ్మెల్యేలపై చంద్రబాబు ఫైర్ అయ్యారు. పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది ముగిసిన సందర్భంగా ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశానికి 15 మంది టీడీపీ ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టారు. వారే కాకుండా పార్టీకి సంబంధించిన వివిధ పదవుల్లో ఉన్న ఆహ్వానితులు మరో 41 మంది కూడా ఏకంగా చంద్రబాబు ఏర్పాటు చేసిన కీలక సమావేశానికి రాలేదు. "మీరు ఏం చేస్తున్నారో నాకు తెలుసు" అంటూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. వారిలో కొంతమంది దైవ కార్యక్రమాల్లో ఉన్నామనీ మరి కొంతమంది విదేశాల్లో ఉన్నామని తెలపడంతో ఇంత పెద్ద పార్టీ కార్యక్రమం ఉండగా వేరే ప్రోగ్రామ్స్ ఎలాగ ఫిక్స్ చేసుకుంటారంటూ చంద్రబాబు ప్రశ్నించారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాలని నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండకుండా ఇవి ఇతర కార్యక్రమాలు ఏంటి అంటూ ఆయన గట్టిగానే అడిగారు. విదేశాల్లో ఉన్న కొన్ని తెలుగు సంఘాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఈ 15 మంది ఎమ్మెల్యేల్లో కొంతమంది వెళ్లినట్టు తెలియడంతో "ప్రజలు, పార్టీ కంటే విదేశీ టూర్లు ఎక్కువైతే మీరు అక్కడే ఉండిపోండి "అంటూ చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. అలాగే ఫస్ట్ టైం గెలిచిన ఎమ్మెల్యేలకు కూడా చంద్రబాబు నాయుడు క్లాస్ పీకారు. జనాల్లో ఉండమని తాను చెబుతుంటే ఈ ఎమ్మెల్యేలు తనకే సలహాలు ఇస్తున్నారు అంటూ సెటైర్స్ వేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో

...మిగతాది 2 లో

# రామచంద్రరావుకే టీ బీజేపీ బాధ్యతలు

## నక్సల్స్ భాధితుడి నుంచి ఒక్కో అడుగు

**జయభేరి, హైదరాబాద్, జూన్ 30 :**

ఉస్మానియా వర్సిటీలో విద్యార్థి సంఘాల ప్రభావం అంతా ఇంతా కాదు. విద్యార్థి సంఘాల నాయకులుగా పనిచేసిన వారే ఆ తరువాత రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషిస్తూ గవర్నర్లుగా, ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా, రాష్ట్ర మంత్రులుగా అనేక పదవులు చేపట్టారు. తాజాగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ, ప్రముఖ న్యాయవాది రామచందర్ రావు పేరును జాతీయ నాయకత్వం ఖరారు చేసింది. రెండు దశాబ్దల క్రితం వరకు విద్యార్థి సంఘాల పోరాటాలు, విద్యార్థి సంఘం ఎన్నికలు ఎమ్మెల్యే ఎన్నికలకు మించి ఉత్కంఠగా సాగేవి. ముఖ్యంగా ఈ నేపథ్యంలో అసలు ఎవరీ రామచంద్రరావు? బీజేపీ నాయకత్వం ఆయన పేరునే కీలకమైన రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేట్ చేసిందనే అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కొందరు ప్రత్యర్థులు రామచంద్రరావును సోషల్ మీడియా, యూ ట్యూబ్ ఛానల్స్ లో డమ్మీగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఎన్.రామచంద్రరావు విద్యార్థి, రాజకీయ నేపథ్యంపై వాస్తవాలు మీ ముందుంచుతున్నాం.ఎన్.రామచంద్రరావు అంటే న్యాయవాదిగా, మాజీ ఎమ్మెల్సీగా మాత్రమే ఈ తరానికి తెలుసు. కానీ విద్యార్థి రాజకీయాల్లోనే రామచంద్రరావు ఒక సంచలనం. అందులోనూ ఉస్మానియా యూనివర్సిటీలో ఏబీవీపీ మనుగడలో లేని సమయంలో రామచంద్రరావు ఏబీవీపీలో చేరి ఆ సంఘాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. 1977 నుండి 80 వరకు రైల్వే డిగ్రీ కాలేజీలో బీఏ చదువుతూ 3 ఏళ్ల పాటు ఏబీవీపీ అధ్యక్షుడిగా కొనసాగారు.



ఓవైపు ఉద్యమాలు చేస్తూనే మరోవైపు ఎం.ఏ (1980-82), ఎల్.ఎల్.బీ (1982-85) పూర్తి చేశారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా (1977-85) నగర ఉపాధ్యక్షుడిగా సేవలందించారు.రామచంద్రరావు తండ్రి ప్రొఫెసర్.

...మిగతాది 2 లో

# ప్రాణాలతో చెలగాటం

- వంద కోట్ల రోడ్డు... నడిమధ్యలో చెట్లు...
- బీహార్‌లో అధికారుల నిర్వాకం
- వింతగా రోడ్డు నిర్మాణం
- రూ.100 కోట్ల ప్రాజెక్టులో అధికారుల నిర్లక్ష్యం
- రోడ్డు మధ్యలోనే వదిలేసిన వృక్షాలు
- అటవీ శాఖ, జిల్లా యంత్రాంగం మధ్య వివాదం
- ప్రమాదాలతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు






# ఎల్బీ స్టేడియంను పరిశీలించిన కాంగ్రెస్ నేతలు

**జయభేరి, హైదరాబాద్:**

జూలై 4 వ తేదీ ఎల్బీ స్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సమావేశానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరుకానుండడంతో సభ ఏర్పాట్లు నేతలు సోమవారం పరిశీలించారు ఈ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ,మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి,ముఖ్యమంత్రి సలహాదారు

...మిగతాది 2 లో

# ఆ ప్రాంత ప్రజలకు చినుకు పడితే వెన్నులో వొణుకే..

■ ఆనవాయితీగా మారిన పునరవాసకేంద్రాలు..

జయభేరి, చర్ల, జూన్ 30 :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల మండల పరిధిలోని గోదావరి పరివాహక ప్రాంతంలో నివసించే ప్రజలకు వర్షాకాలం వచ్చిందంటే వెన్నులో వణుకు పుట్టాల్సిందే, చలికాలం,వేసవి కాలంలో నివసించెంత ధైర్యంగా ఆ ప్రాంత ప్రజలు వర్షాకాలంలో భయభ్రాంతులకు గురౌతూ(ఆ) ధైర్యాన్ని కోల్పోతున్నారు.అదేంటో వర్షాకాలం వస్తే వెన్నులోవోనుకు పుట్టాల్సిందే అని అంటున్నారు. గతంలో సరిగ్గా మూడు సంవత్సరాల కాలంక్రితం అతి భయంకరంగా కురిసిన వర్షాల కారణంగా గోదావరి నది నిమిషాల వ్యవధిలోనే 15 అడుగులు 20 అడుగులు పెరుగుతూ అతివేగంతో వందలాది గ్రామాలను ముంచి వేసింది. దీనితో చర్ల మండలం లోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో నివసించే కొత్తపల్లి, లింగాపురం, గొంపల్లి, మొగళ్లపల్లి,విరాపురం, గొమ్ముగూడెం, తెగడ, దండుపేట కాలనీ,మొదలగు గ్రామాల ప్రజలకు లక్షల రూపాయలలో ఆస్తి నష్టం జరిగింది.పూరిండ్లు కుప్పకూలి అతి వేగం తో ప్రవహిస్తున్న నీళ్లపైన తెప్పలుగా తేలి కొట్టుకుపోయిన



దుర్మార్గమైన పరిస్థితి నెలకొన్నది. లక్షల విలువ చేసే ఫర్నిచర్ మొదలగు ఖరీదైన వస్తువుల సైతం సర్వనాశమైన పరిస్థితి దాపరించింది. వర్షాకాలంలో గోదావరి వచ్చి గ్రామాలను ముంచిన ప్రతిసారి గోదావరి పరివాహక ప్రాంతంలో నివసించే ప్రజలందరినీ హుటాహుటిన పునరావాస కేంద్రాలకు 10 అడుగుల నుండి 15 అడుగుల లోతు లో ప్రవహిస్తున్న నీటి మీద పడవలతో దాటించటం,అనంతరం గోదావరి తగ్గుమొకం పట్టడంతో ఆ ప్రాంత ప్రజలను గాలికి వదిలెయ్యడం ఆనవాయితీగా మారింది. బండెడు దుఃఖంతో తిరిగి ఇండ్ల బాట పట్టిన ప్రజలకు వారి ఇండ్లలో బురద చేరి విషాపురితమైన పాములు ,తేళ్లు, జెఋులు,ఇలా అనేక విష జంతువులు చేరడంతో ఇండ్లు శుభ్రం చేస్తున్న క్రమంలో పాము కాటుకు గురై కొందరు చనిపోయిన చరిత్ర కూడా ఆ ప్రాంత ప్రజలకు లేకపోలేదు. ఈ పరిస్థితి గత 50 సంవత్సరాల కాలం నాటి నుండి ప్రతీ సంవత్సరం తూచా తప్పకుండా ఆస్తినష్టం జరుగుతూనే వస్తుంది.ఇది ఇలా ఉండగా గత మూడు సంవత్సరాల కాలంక్రితం గతంలో మేరక ప్రాంతంలో ఐదు సెంట్లు ఇంటి స్థలం కావాలని గోదావరి పరివాహక ప్రాంత ప్రజలందరూ కలిసికట్టుగా మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ స్థలాల మీద పోరాటం నిర్వహించినప్పటికీ ఫలితం శూన్యం. అనంతరం తిరిగి అదే గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఆశలు వొదులుకొని ఆ ప్రాంత ప్రజలు వర్షాకాలం వచ్చిందంటే ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని బయభ్రాంతులకు గురౌతు బ్రతుకుతున్నారు.గత ప్రభుత్వంలో ఫలితం శూన్యం గుండు సున్నా కాబట్టి కనీసం ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ఆ ప్రాంత ప్రజలను దశబ్దాల కాలంగా పట్టిపీడుస్తున్న వరదలను దృష్టిలో ఉంచుకొని వారికి మెరక ప్రాంతంలో ఐదు సెంట్ల ఇంటిస్థలం కేటాయించి ఆ ప్రాంతప్రజలను వరదలు అనే వూబిలోనుండి బయట పడేస్తారా లేదా అనేది వేచిచూడాలసిందే అని ఆ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్నారు.

---

## ప్రాణాలతో చెలగాటం

■ వంద కోట్ల రోడ్డు... నడిమధ్యలో చెట్లు...

■ వింతగా రోడ్డు నిర్మాణం

■ రూ.100 కోట్ల ప్రాజెక్టులో అధికారుల నిర్లక్ష్యం

■ రోడ్డు మధ్యలోనే వదిలేసిన వృక్షాలు

■ అటవీ శాఖ, జిల్లా యంత్రాంగం మధ్య వివాదం

■ ప్రమాదాలతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు

జయభేరి, బీహార్ :



విశాలమైన, గుంతలు లేని కొత్త రోడ్డుపై ప్రయాణం ఎంతో హాయిగా ఉంటుంది. చుట్టూ పచ్చని చెట్లు ఉంటే ఆ అనుభూతే వేరు. కానీ, అవే చెట్లు రోడ్డుకు అడ్డంగా మధ్యలో ఉంటే పరిస్థితి ఎలా ఉంటుంది? ప్రతిక్షణం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని, అడ్డంకులను తప్పించుకుంటూ బండి నడపాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. సరిగ్గా ఇలాంటి వింత, ప్రమాదకరమైన పరిస్థితి బీహార్‌లోని జెహానాబాద్‌లో నెలకొంది. రాజధాని పట్నాకు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ ప్రాంతంలో సుమారు రూ.100 కోట్ల వ్యయంతో చేపట్టిన రోడ్డు విస్తరణ ప్రాజెక్టు.. అధికారుల నిర్వాకం కారణంగా ప్రయాణికుల పాలిట శాపంగా మారింది. పట్నాగయా ప్రధాన రహదారిపై జెహానాబాద్ పరిధిలో 7.48 కిలోమీటర్ల పొడవునా రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. అయితే, పనులు పూర్తయిన తర్వాత కూడా పాత చెట్లు రోడ్డు మధ్యలోనే నిటారుగా దర్శనమిస్తున్నాయి. ఈ చెట్లేమీ రాత్రికి రాత్రే మొలవలేదు. రోడ్డు విస్తరణ కోసం చెట్లను తొలగించేందుకు జిల్లా యంత్రాంగం అటవీ శాఖ అనుమతి కోరింది. అయితే, ఇందుకు ప్రతిగా 14 హెక్టార్ల అటవీ భూమిని తమకు కేటాయించాలని అటవీ శాఖ షరతు విధించింది. ఈ డిమాండ్‌ను జిల్లా యంత్రాంగం నెరవేర్చలేకపోయింది. దీంతో వారు ఒక విచిత్రమైన నిర్ణయం తీసుకున్నారు. చెట్లను తొలగించకుండా, వాటిని మధ్యలోనే వదిలేసి ఇరువైపులా రోడ్డు నిర్మించారు.

ఈ చెట్లు ఒకే సరళరేఖలో కూడా లేకపోవడంతో వాహనదారులు వాటిని తప్పించుకోవడానికి తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. డ్రైవింగ్ చేస్తూ ఒకదాని తర్వాత ఒకటిగా వచ్చే చెట్లను తప్పించుకోవడానికి మెలికలు తిరుగుతూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది చూడటానికి రూ.100 కోట్లతో మృత్యువుకు ఆహ్వానం పలుకుతున్నట్లుగా ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మధ్యలో ఉన్న ఈ చెట్ల కారణంగా ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగాయని ఒకరు తెలిపారు. అయినప్పటికీ, ఈ చెట్లను తొలగించడానికి జిల్లా యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తెలుస్తోంది.

ఒకవేళ ఈ మార్గంలో ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవిస్తే ఎవరు బాధ్యత వహిస్తారనే ప్రశ్నకు సమాధానం లేకుండా పోయింది. అధికారుల మధ్య సమన్వయ లోపం, నిర్లక్ష్యం కారణంగా ప్రజాధనం వృథా అవడమే కాకుండా, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

---

## లేబర్ కోడ్ లను రద్దుపై దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

■ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఓ కోటేశ్వరరావు పిలుపు

జయభేరి, పరవాడ:



లేబర్ కోడ్ లను రద్దు చేయాలని జులై 9 న దేశవ్యాప్తంగా జరిగే కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సమ్మె జనరల్ బాడీ మీటింగ్ కార్మికులతో పరవాడ ఫార్మసిటీలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ కనీస వేతనాలు చట్టం అమలు చేయాలని, కార్మికుల పోరాటాల ద్వారా సాధించిన కార్మిక చట్టాలను యాజమాన్యాలు కి అనుకూలంగా మార్పులు చేసే చర్యలు విరమించాలని సమాన పనికి సమాన వేతన చట్టం అనేక కార్మిక చట్టాలను తొలగించడం దుర్మార్గమన్నారు. కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం దొంగచాటుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ కింద మార్చి వాటిని అమలు చేయడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. దీనిని నిరసిస్తూ దేశంలో ఉన్నఅన్నికార్మిక , రైతు సంఘాలు జులై 9 తేదీన దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. సమ్మెను జయప్రదం చేయాలని కోటేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలోసిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ, కే పోతి నాయుడు, పి చిన్నారావు, వెంకనాయుడు, చిరంజీవి, రాము, వెంకటతదితరులు పాల్గొన్నారు.

---



## మండల రైతంగం వరి విత్తనాలు పంపిణీని స్వదినియోగించుకోండి

■ మండల వ్యవసాయ అధికారిని రమాదేవి

జయభేరి, పరవాడ :

మండల కేంద్రం అయ్యిన పరవాడలో గల వ్యవసాయ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం 10 గంటలకు ఖరీఫ్ 2025 సీజన్ కు గాను వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమం ప్రారంభం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారిని ఎం రమాదేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు హాజరవుతారన్నారని ఈ కార్యక్రమంలో స్థానికంగా గల రైతులు అందరూ పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

---

## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా సంతోష్ నాయక్



జయభేరి, తుర్కపల్లి, జూన్ 30 :

తుర్కపల్లి మండలం సంగ్య తండా కు చెందిన భూక్య సంతోష్ నాయక్ ను లంబడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించారు. గతంలో జిల్లా లంబడి హక్కుల పోరాట సమితి అధ్యక్షునిగా కొనసాగారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియమించినందుకు రాష్ట్ర జాతీయ కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ అవకాశాన్ని ప్రజా శ్రేయస్సు కోసం, గిరిజనుల హక్కుల సాధనకై నిత్యం పాటుపడతానని, గిరిజన ప్రజల యొక్క అభివృద్ధికి పాటుపడుతానని, ప్రజలను చైతన్యం చేసి ప్రతి తండాలో 100% అక్షరాక్షత దిశగా మారుస్తానన్నారు.

---



## వాసాలమర్రి పాల సంఘం చైర్మన్ గా పలుగుల భూపాల్ ఎన్నిక

జయభేరి, తుర్కపల్లి, జూన్ 30 :

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పాల సంఘం చైర్మన్ గా పలుగుల భూపాల్ ఎన్నికైనారు. నూతన డైరెక్టర్లుగా వెంకటేశం, రాజు లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్ సన్మానించారు . ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ పాల సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పలుగుల రజిని కుమార్, పాల సంఘం మాజీ చైర్మన్ పలుగుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు గ్యార నరసింహులు, గోనె శ్రీనివాస్, పలుగుల బిక్షపతి, పలుగుల సత్యం, పలుగుల దేవేందర్, కొత్తటి కృష్ణ, రాజు, , శ్రీకాంత్, , ప్రతాప్, కొక్కొండ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు

---

## ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది



జయభేరి, తుర్కపల్లి, జూన్ 30 :

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆంగ్ల భాష ఉపాధ్యాయుడు బల్ల ఉపేందర్ రావు ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 34 సంవత్సరాలు సుదీర్ఘమైన ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించి పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా మొదటి ప్రధాన కార్యదర్శిగా, ప్రస్తుతం పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాసపత్రిక ప్రధాన సంపాదకులుగా వారి సేవలు రాష్ట్రవ్యాప్తం కావడం అర్షనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ కోట భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు దేసా శ్రీనివాసాచారి, పెద్ది బిక్షమయ్య, పలుగుల సతీష్‌కుమార్, దూదిపాల జ్యోతి, చింతలపూడి విశ్వేశ్వరరావు, ముసుకుల సుజాత, శ్రీరాంభట్ల మాధురి, బాశెట్టి విష్ణు, బండి మధుకర్, రాజమైన అంబాజి, అదరాసుపల్లి వెంకటలక్ష్మి, అనూష, సిఆర్పి పెద్దాకుల భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

---

## ఆర్టీసీ డిపోలో ఏడుగురు ఉద్యోగుల పదవి విరమణ



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ ఆర్టిసి డిపోలో పదవి విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఏడీసీలు ఉపేందర్, బెల్దే రవీందర్ గుప్త, కేశ్యానాయక్, కండక్టర్ లు కృష్ణ మోహన్,వి. ఎస్. రావు, హనుమంతు,బుచ్చయ్యలు పదవి విరమణ పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రీజినల్ మేనేజర్ జాన్ రెడ్డి హాజరై వారిని ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థలో ఇప్పటివరకు వారు అందించిన సేవలను కొనియాడారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని అన్నారు. వారి శేష జీవితం నిండు ఆరోగ్యంతో సుఖంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు, అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎం ఎఫ్ కృష్ణయ్య ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

■ ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో అన్నిమళ్ల కరుణ సాగర్ సోమలక్ష్మి ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ నీటిపారుదల శాఖలో డిఈఈ పదవి విరమణ సన్మాన మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి వారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని, శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని కోరారు. నీటిపారుదల శాఖలో కరుణ సాగర్ ఉద్యోగ సమయంలో తోటి ఉద్యోగులతో స్నేహపూర్వకంగా మెలిగే వారని, క్రమశిక్షణతో విధులు నిర్వహించే వారని అన్నారు. పదవీ విరమణ అనంతరం వారి శేష జీవితం సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడవాలని ఆకాంక్షించారు. సహా ఉద్యుగులు పాల్గొన్నారు.



## 13వ వార్డు అధ్యక్షులుగా పున్న వెంకటేష్ నేత నియామకం

**జయభేరి, దేవరకొండ :**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం దేవరకొండ మున్సిపాలిటీ 13వ వార్డు అధ్యక్షులుగా పున్న వెంకటేష్ నేతను జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పున్న వెంకటేష్ నేత మాట్లాడుతూ.. బీసీల అభ్యున్నతి కోసం 42 శాతం రిజర్వేషన్ సాధనకై కృషి చేస్తానని బీసీల సమస్యలను , బీసీలను క్షేత్రస్థాయిలో సమన్వయం చేస్తూ బీసీల ఐక్యత కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలియజేశారు. తన ఎన్నిక కోసం సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండలం, పట్టణ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



**జయభేరి, మేడిపల్లి :**

పిర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని 25వ డివిజన్, సాయి హిల్స్ కాలనీలో జరుగుతున్న డ్రైనేజీ పనులను మాజీ మేయర్ అమర్ సింగ్ పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ అమర్ సింగ్ మాట్లాడుతూ.. డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గతంలో కాలనీ వాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. కాలనీలో నిర్వహిస్తున్న పనుల నాణ్యతను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి, వంగూరి పరమేష్, చింతల నర్సింహారెడ్డి, బొట్టుమంచి సునీల్, మణిరామ్ నాయక్, కటపాక కుమార్, జయేంద్ర, నాగరాజు, భారత్, మేడిపల్లి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్ రాంరెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు మొత్తం కాలి పోయింది



**జయభేరి, ఎల్బీనగర్ :**

చైతన్యపురి డివిజన్ లోని న్యూ మారుతినగర్ రోడ్ no .5, Door no . 15398 ఇల్లు ఫైర్ ఆక్సిడెంట్ జరిగి ఇల్లు మొత్తం కాలి పోయింది. తడకమళ్ల శ్రీనివాస్ గుప్తా మాలతి దంపతులు తమ ఇద్దరు పిల్లలతో కట్టు బట్టలతో రోడ్డున పడ్డారు. వారి కుటుంబ సభ్యులకు చెప్పలేనంత నష్టం జరిగినది. ఈ విషయం తెలిసిన వెంటనే స్థానిక కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా అక్కడకు చేరుకొని MRO, GHMC DC సుజాత, Ri అశ్విని, CI వెంకటేశ్వర్లు, ఫైర్ డిపార్ట్మెంట్, DRF టీం సభ్యులు వాళ్ళను పిలిపించి మంటలను అదుపులోకి వచ్చినాకా బాధితులకు భరోసాగా GHMC నుండి 4 రోజులవరకు వారి ఆహార, బట్టల బాధ్యతలు, రెవెన్యూ వారి నుండి RDOకి మాట్లాడి.. నష్ట పరిహారం మాట్లాడగా వారు సానుకూలంగా స్పందించినారు, నా వంతు బాధ్యత నేను నిర్వహించాను.. మీరు కూడా ఎవరైనా దాతలు, పెద్ద మనసున్న వారు ఎవరైనా దాతలు ఈ క్రింది నెంబర్ కు మాట్లాడి సహాయం చేయగలరు. తడకమల్ల మాలతి గుప్తా, 7075776439, 8050610329.



మేము హిజ్రా కమ్యూనిటీ ప్రజలను, పెద్దలను ఇన్‌స్పెక్టర్, PS పహాడిషరీఫ్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, కౌన్సెలింగ్ ఇచ్చి, ప్రజల నుండి డబ్బు వసూలు చేయడం, రోడ్లపై ప్రజలను అడ్డుకోవడం.. ఎటువంటి నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడవద్దని వారికి గట్టి హెచ్చరిక ఇచ్చాము. గుర్తించబడిన ప్రదేశాలలో మా బ్లూ కోల్ట్స్, పెట్రోల్ కార్ల ద్వారా పోలీసు దృశ్యమానతను కూడా పెంచాము.

**జయభేరి, పహాడిషరీఫ్**



# ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన

**జయభేరి, ఘట్కేసర్, జూన్ 30:**

ఘట్కేసర్ మున్సిపల్ లోని ఎదులాబాద్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన చేస్తున్న మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్, ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, B బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ B రాజేష్, హౌసింగ్ బోర్డు AE అల్లాజీ. ఈ సందర్భంగా మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర పేద మధ్య తరగతి ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నది ప్రజా పాలన ప్రభుత్వం ఆలోచనతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలకు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్ష రూపాయలు మంజూరు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం మహోతర కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాబాద్ గ్రామంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్, పలువురు నాయకులతో కలిసి శంకుస్థాపన చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల యాదవ్, కీసర గుట్ట డైరెక్టర్ లు అధ్యక్షులు సామల అమర్, సగ్గు అనిత, నాయకులు కందుల కుమార్, మాధవ రెడ్డి, B రాజేందర్, యుగేందర్, సహకార బ్యాంక్ డైరెక్టర్ ఉదయ్ రెడ్డి, మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు కొంతం అంజి రెడ్డి, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు, మొయినార్టీ అధ్యక్షుడు ఫరూక్, ఉపాధ్యక్షుడు నాగరాజు, sc సెల్



అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు సల్లూరి నర్సింగ్ రావు, మాజీ వార్డు సభ్యులు వెంకట్ రమణ, అవుశాపూర్ మల్లేష్ యాదవ్, NFC నగర్ మల్లేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి, అవుషాపుర్ గ్రామ అధ్యక్షుడు సల్మాన్, ఉపాధ్యక్షుడు రఫిక్, నాయకులు సత్తి రెడ్డి, సల్మాన్ రాజు వెంకట్ రెడ్డి, మేకల సునీల్ కుమార్, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రమాణ స్వీకార మహోత్సవం

- సమాజం లయన్స్ క్లబ్ వైపు చూస్తుంది
- పేదవారి ముంగిటకి సేవా కార్యక్రమాలు తుసుకెళ్తాము

**జయభేరి, దేవరకొండ :**




దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా ప్రతిరోజు కోటి రూపాయల తో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని లయన్ అమరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం దేవరకొండ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేయించి మాట్లాడుతూ.. పేదవారి యొక్క ఆకలిని అవసరాలను గుర్తించి వారి వద్దకు వెళ్లి సేవ చేసే ఏకైక సంస్థ లయన్స్ క్లబ్ అన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కోశాధికారులను ఎన్నుకొని వారిచే ప్రతిజ్ఞ చేయించారు. లైన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ అధ్యక్షులుగా ఎన్ నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా లకు మారపు మల్లయ్య, కోశాధికారిగా కొండూరు ఆంజనేయులు ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన పిఎస్టీలు మాట్లాడుతూ పేదవారిని గుర్తించి వారి ముంగిటకు వెళ్లి సేవా కార్యక్రమాలు నిర్వహించడం కోసం లయన్స్ క్లబ్ పనిచేస్తుందని, విద్యా వైద్యం ఆరోగ్యంతో పాటు ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించి దేవరకొండ ను మొదటి స్థానంలో నిలుపుతామని తెలిపారు. తాము ఏడాది కాలంలో అత్యంత గొప్ప కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తానని తెలిపారు. సమాజం లయన్స్ క్లబ్ వైపు చూస్తుందని వారి నమ్మకానికి వమ్ము చేయకుండా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు లయన్స్ లయన్ తీగల మోహన్ రావు, ప్రమాణస్వీకార అధికారులు లయన్ అమరేందర్ రెడ్డి, కె వి ప్రసాద్, ఎన్ మోహన్ రెడ్డి, జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య, సముద్రాల ధనంజయ, గాజుల రాజేష్, చీదెళ్ళ వెంకటేశ్వర్లు, సముద్రాల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.






## అమ్మవారి కళ్యాణానికి ఏర్పాట్లపై ఎమ్మెల్యే సూచనలు

**జయభేరి, హైదరాబాద్:**

ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం అమ్మవారి కళ్యాణం నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి ఆలయ పరిసరాలలో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కళ్యాణాన్ని చూసేందుకు వివిధ ప్రాంతాల నుండి లక్షలాది మంది భక్తులు వస్తారని, దానిని దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో వ్యవహరించి ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత KCR ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల పాటు ఎంతో వైభవంగా అమ్మవారి కళ్యాణాన్ని నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో అమ్మవారి కళ్యాణం ఆలయం లోపల నిర్వహించే వారని, చాలా మంది భక్తులకు కళ్యాణం చూసే అవకాశం ఉండేది కాదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆలయం బయట భారీ షెడ్డును నిర్మించి భక్తులు అందరూ వీక్షించే విధంగా షెడ్డు క్రింద కళ్యాణం నిర్వహిస్తూ వస్తున్నట్లు తెలిపారు. అమ్మవారి కళ్యాణానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు. అనేకమంది దాతలు అల్పాహారం, భోజనం అందిస్తున్నారని వారికి అభినందనలు తెలిపారు. గత సంవత్సరం కళ్యాణంలో ఏర్పడిన ఆటంకాలు, ఇబ్బందులు ఈ సంవత్సరం జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఆలయం వద్దకు రాలేకపోయిన భక్తులు అమ్మవారి కళ్యాణాన్ని వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా వీక్షించే విధంగా ప్రత్యక్ష ప్రసారం జరిగేలా ఏర్పాట్లు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కళ్యాణానికి ఒక్క ఇంకా ఒక్క రోజే ఉన్నా ఇంకా కళ్యాణం టికెట్ లు, వాలంటీర్ ల పాస్ లు, మీడియా ప్రతినిధులకు పాస్ లు ఇవ్వలేదని, వెంటనే మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆలయ అధికారులను ఆదేశించారు. మీడియా పాయింట్ ను యధావిధిగా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. గడిచిన 10 సంవత్సరాల నుండి ఉన్న విధానాలనే కొనసాగించాలని, కొత్త పద్ధతులను తీసుకొచ్చి విమర్శలకు గురికావద్దని హెచ్చరించారు. ఎంతో పవిత్రమైన కార్యక్రమాన్ని రాజకీయాలకు అతీతంగా, అందరి భాగస్వామ్యం తో జరిగేలా చూడాలని చెప్పారు. ప్రశాంత వాతావరణం లో కళ్యాణం జరిగే విధంగా షీ టీమ్ లు, మఫ్టీ పోలీసు లను నియమించాలని అన్నారు. భక్తులకు అందించేందుకు వాటర్ బాటిల్స్, వాటర్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 2 వ తేదీ బుధవారం నిర్వహించే రథోత్సవం కూడా ప్రశాంతంగా ఘనంగా జరిగేలా చూడాలని, ఎలాంటి ఆంక్షలు విధించవద్దని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్, EO మహేందర్ గౌడ్, అన్నపూర్ణ, సూపరింటెండెంట్ హైమావతి, సనత్ నగర్, అమీర్ పేట డివిజన్ BRS పార్టీ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, హన్మంత రావు, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, నామన సంతోష్ కుమార్, కరుణాకర్ రెడ్డి, సురేష్ గౌడ్, కూతురు నర్సింహ, రాజేష్, బలరాం, శేఖర్, గోపిలాల్ చౌహన్, భూపాల్ రెడ్డి, ఆకుల రాజు తదితరులు ఉన్నారు.

# రైతుల సంక్షేమమే మా ఉద్దేశ్యం

- మార్కెట్ లో దళారి వ్యవస్థ కు అవకాశం ఇవ్వం
- త్వరలో కోహెడ లో ఏర్పాటు చేయబోయే అంతర్జాతీయ మార్కెట్ కి ముఖ్యమంత్రిచే శంకుస్థాపన
- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడి

**జయభేరి, ఇబ్రహీంపట్నం :**



బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయం లో సోమవారం గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. అంతకుముందు ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఘన స్వాగతం పలికిన పాలకవర్గం. మార్కెట్ కార్యాలయం ముందు మొక్కను నాటిన ఎమ్మెల్యే రంగారెడ్డి. మార్కెట్ కి సంబంధించిన కార్యక్రమాలను త్వరలో చేపట్టబోయే కోహెడ మార్కెట్ కి సంబంధించిన ప్రాజెక్టు పనులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన అధికారులు.

అనంతరం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. రైతు సంక్షేమమే మా ఉద్దేశ్యమని.. మార్కెట్ కి వచ్చే ప్రతి రైతుకు న్యాయం చేసేలా పాలకవర్గం పనిచేయాలని పిలుపునిచ్చారు. అధిక కమిషన్లు వసూలు చేసే మార్కెట్ వ్యాపారులను బ్లాక్ లిస్టులో పెట్టాలని.. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం బాటసింగారం లాజిస్టిక్ పార్క్ లో పండ్ల మార్కెట్ ను ఏర్పాటు చేస్తే కొంతమంది భూములు మరియు షెడ్స్ అదిక రేట్లకు మార్కెట్ కి ఇచ్చారని.. వాటిని తగ్గించాలని.. లేని పక్షంలో మార్కెట్ పాలకవర్గం వాటి స్థానంలో కొత్త షెడ్స్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఎన్టీఆర్ మార్కెట్ ముందు కొంత మంది దళారులు వ్యాపారం చేస్తూ మార్కెట్ ఆదాయంకు గండి కొడుతున్నారని..రైతులకు మార్కెట్ లో అవకాశం ఇస్తామని.. దళారులకు చోటు లేదని.. పోలీస్ చెక్ పోస్ట్ పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కోహెడ లో ఏర్పాటు చేయబోయే అధునాతన మార్కెట్ కి త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన చేస్తామని.. దేశంలోనే మంచి సమీకృత మార్కెట్ ను ఏర్పాటు చేస్తామన్నారు.. అవసరం అయితే పక్కన ఉన్న ప్రభుత్వ భూములను మార్కెట్ కి అప్పగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, మార్కెటింగ్ అడిషనల్ డైరెక్టర్ లక్ష్మణుడు, రీజినల్ జాయింట్ డైరెక్టర్ రవికుమార్, జిల్లా మార్కెటింగ్ అధికారి మహమ్మద్ రియాజ్, DE రవీందర్, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్, శ్రీనివాస్, వైస్ చైర్మన్ CH. భాస్కర చారి, డైరెక్టర్లు జైపాల్ రెడ్డి, .బండి మధుసూదన్ రావు, అంజయ్య, లక్ష్మి, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, గోవర్ధన్ రెడ్డి, నవరాజ్, నర్సింహ, వెంకట్ గుప్తా, ఇబ్రహీం పలువురు అధికారులు పాల్గొన్నారు.

# మౌలిక వసతులపై పెరుగుతున్న భారం




**జయభేరి, కాప్రా :**

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, చెర్లపల్లి రైల్వే టర్మినల్ ప్రారంభమైన తర్వాత అక్కడి మౌలిక వసతులపై పెరుగుతున్న భారం, అలాగే రాబోయే రోజుల్లో పెద్ద సంఖ్యలో మల్టిపుల్ రైళ్లు చర్లపల్లి టెర్మినల్ లో ఆగే అవకాశం ఉన్న నేపథ్యంలో, మౌలిక వసతులైన రహదారులు, లైటింగ్ ల ఏర్పాటుకు తీసుకుంటున్న చర్యలను తెలియజేయడం కోసం. ప్రస్తుతం చెర్లపల్లికి వచ్చే రైళ్లు పెద్ద సంఖ్యలో ప్రారంభమవుతున్నాయి. అయితే, ఉన్న రోడ్డు వ్యవస్థ అదనపు రాకపోకల భారం మోసే స్థితి లేదు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యేగా నేను సకాలంలో తగిన నిధులను మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నాను. ముఖ్యంగా, చెర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి పలు ప్రధాన రూట్లకు రోడ్ల విస్తరణ, వీధిదీపాల ఏర్పాటును ప్రణాళికలో పెట్టాము.

**ప్రధానంగా చేపట్టే పనులు:**

**చెర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి వివిధ ప్రాంతాల నుండి రోడ్ విస్తరణ, లైటింగ్ పనులు:**

రైల్వే స్టేషన్లు నుండి చ్ సి ఎల్ జంక్షన్ వరకు, చెర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి రాంపల్లీ మీదుగా ఘట్కేసర్ వరకు, చెర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి చంగిచెర్ల మీదుగా వరంగల్ హైవే వరకు, చక్రిపురం నుండి గణేష్ కమాన్ వరకు చెర్లపల్లి జైలు, ఐడీఏ ఫేజ్ 1 & 2 మీదుగా చెర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి మల్లాపురం, నోమా జంక్షన్ వరకు, ఈ అన్ని పనుల అంచనా వ్యయం రూ.120 కోట్లు, వీటిని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పరిశీలిస్తోంది. రైలు సేవలు ఇప్పటికే ప్రారంభమైనందున, వీటిని త్వరితగతిన అమలు చేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తాము. దీనితో పాటు, చెర్లపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్ మరియు పరిసర కాలనీలకు తాగునీరు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అందించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాను. అలాగే టార్మినల్ చుట్టూ వున్న పరిశ్రమలకు, ఆయిల్ కంపెనీలకు నిత్యం పెద్ద సంఖ్యలో లారీలు, ఇతర వాహనాలు వస్తుంటాయి. వీటికి పార్కింగ్ ప్రధాన సమస్యగా మారింది. ముఖ్యంగా ఆయిల్ కంపెనీల వాహనాలను వారు రోడ్స్ పైన కాకుండా ఒక ప్రత్యేక పార్కింగ్ ప్లేస్ ఏర్పాటు చేసుకునేవిధంగా కృషి చేస్తాను.

అదనంగా, చెర్లపల్లి జైలు శాఖ, చెర్లపల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్, స్థానిక పారిశ్రామికవేత్తలతో కలిసి పబ్లిక్‌ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (PPP) మోడల్‌లో జైలు ఖాళీ భూభాగాన్ని వినియోగించి కన్వెన్షన్ సెంటర్, వర్కింగ్ వుమెన్స్, మెన్స్ హాస్టల్స్, సబ్సిడైజ్డ్ ఇండస్ట్రియల్ కాంటీన్ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తాను. దీనికోసం చెర్లపల్లి పరిశ్రమల నుండి CSR నిధులు పొందేలా చూస్తాను. చివరగా, చెర్లపల్లి మరియు పరిసర ప్రాంతాల అభివృద్ధి నా హృదయానికి అత్యంత దగ్గర. ప్రజల సౌకర్యం కోసం అవసరమైన ప్రతీ చర్య తీసుకుంటానని హామీ ఇస్తున్నాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# క్వాంటమ్ వ్యాలీగా అమరావతి

**జయభేరి, విజయవాడ, జూన్ 30:**

హైఎండ్ టెక్నాలజీలో ప్రత్యేక కోర్సులు ప్రవేశపెట్టి, శిక్షణ ఇస్తే అమరావతిని క్వాంటమ్ వ్యాలీగా చేయొచ్చు. పిల్లల మేధో సంపత్తిని ఇక్కడే వాడుకోవచ్చు. విదేశీసంస్థలు, నిపుణులు వచ్చి ఇక్కడ ప్రాజెక్టులు చేసుకొని వెళ్లిపోతే, మనకు దక్కేది తక్కువే. మొత్తం ఎకోసిస్టమ్ ఇక్కడే అభివృద్ధి చెందాలంటే ఆల్గరిథమ్స్ రాసే నిపుణుల్ని తయారుచేయాలి. అమెరికాలోని సిలికాన్ వ్యాలీని తలపించేలా అమరావతిని క్వాంటమ్ వ్యాలీగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారు.. ఇప్పుడు అందరం యూపీఐ పేమెంట్స్ చేస్తున్నాం. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి, ఎంత డబ్బు చెల్లించాలో నమోదుచేస్తే, ఆ సమాచారం మీ బ్యాంకు ఖాతాకు వెళ్లి, అక్కడి నుంచి అవతలి వ్యక్తి బ్యాంకు ఖాతా తెలుసుకుని, మీ బ్యాంకు నుంచి ఆ బ్యాంకు ఖాతాకు సెకన్లలో సొమ్ము జమైపోతుంది. ఇలా సొమ్ము బదిలీ కావడం వెనక సంక్లిష్టమైన కంప్యూటింగ్ ప్రక్రియ ఉంటుంది. వేల కంప్యూటర్లు పనిచేస్తాయి. ప్రస్తుతం 23 గిగా హెర్ట్జ్ స్పీడ్‌తో పనిచేసే కంప్యూటర్లున్నాయి. కాలిక్యులేషన్స్‌లో సంక్లిష్టతలు పెరిగేకొద్దీ, కంప్యూటర్ స్పీడ్ పెరిగాలి. వీటికి పరిష్కారమే క్వాంటమ్ కంప్యూటింగ్. పరమాణువులో కేంద్రకం చుట్టూ తిరిగే ఎలక్ట్రాన్ల ప్రవర్తన ఆధారంగా (క్వాంటమ్ మెకానిక్స్) క్వాంటమ్ కంప్యూటర్లు రూపొందాయి. సంప్రదాయ కంప్యూటర్లలో కొన్నేళ్ల సమయం పట్టే కాలిక్యులేషన్స్‌ను క్వాంటమ్ కంప్యూటర్స్‌లో నిమిషాల్లోనే చేయొచ్చు.నైపుణ్యాల పెంపే కీలకం. క్వాంటం కంప్యూటర్లను సాధారణ కంప్యూటర్లలా వాడేయలేం. వీటికి మైనస్ 273 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత కావాలి. బయటి నుంచి ఏ తరంగాలూ రాకూడదు. ఆల్గరిథమ్స్ రాసేందుకు ఎంతో నైపుణ్యం కావాలి. మ్యాథ్స్ , ఫిజిక్సలతో పాటు సంబంధిత రంగాలపై లోతైన పరిజ్ఞానం ఉండాలి. ప్రస్తుతం కొత్త ఔషధాల్ని కనిపెట్టడం, రవాణా, ఏఐ, ఎన్‌క్రిప్షన్ వంటి కొన్ని అంశాల ఆల్గరిథమ్స్ ఉన్నాయి. క్యాన్సర్‌కు కొత్తమందు కనిపెట్టేందుకు ఎన్ని కాంబినేషన్లకు అవకాశముందో కాలిక్యులేట్ చేయడానికి సాధారణ కంప్యూటర్లలో కొన్నేళ్లు పడితే, క్వాంటమ్ కంప్యూటర్లలో నిమిషాల్లో పూర్తిచేయొచ్చు. మిగతా రంగాల ఆల్గరిథమ్స్ కూడా సిద్ధమైతే అద్భుతాలు చేయొచ్చు. సినిమాల్లో గ్రాఫిక్స్, ఎడిటింగ్‌లకు ఆల్గరిథమ్స్ సిద్ధమైతే వేగం పెరిగి, ఖర్చు తగ్గుతుంది. కొత్త ఆల్గరిథమ్స్ రాసే స్థాయికి మనం ఎదిగినప్పుడే దాని ప్రయోజనాలు పొందగలం. చంద్రబాబు క్వాంటమ్ వ్యాలీ ప్రకటించారు దక్షిణ కొరియా అనుభవపాఠం. హైఎండ్ టెక్నాలజీలో ప్రత్యేక కోర్సులు ప్రవేశపెట్టి, శిక్షణ ఇస్తే అమరావతిని క్వాంటమ్ వ్యాలీగా చేయొచ్చు. మన పిల్లల మేధోసంపత్తిని ఇక్కడే వాడుకోవచ్చు. ఇంజినీరింగ్, బీఎస్సీ కంప్యూటర్స్‌లో ప్రభుత్వం క్వాంటమ్ కంప్యూటింగ్‌ను సబ్జెక్ట్‌గా ప్రవేశపెడుతోంది. అప్లికేషన్ ఆధారిత' విద్యావిధానాన్ని ప్రోత్సహించాలి. ప్రాబ్లమ్ సాల్వింగ్ సామర్థ్యాలు పెంపొందించాలి. ఈ రంగంలో నిపుణులు ప్రపంచంలో ఎక్కడున్నా రప్పించి, మంచి వేతనాలిచ్చి యువతకు శిక్షణ ఇప్పించాలి. ఒకప్పుడు జపాన్ నుంచి దక్షిణ కొరియాకు ప్రతి శుక్రవారం నిపుణులతో నాలుగు విమానాలు వెళ్లేవి. వారు రెండు రోజులపాటు అక్కడ శిక్షణ ఇచ్చి, మళ్లీ ఆదివారం జపాన్ చేరుకునేవారు. దక్షిణకొరియా.. నేడు కొన్ని సాంకేతికతల్లో లీడర్. మన దగ్గరా అలాంటి ప్రయత్నం జరగాలి. సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లుగా.. వర్సిటీలు. విదేశీసంస్థలు, నిపుణులు వచ్చి ఇక్కడ ప్రాజెక్టులు చేసుకొని వెళ్లిపోతే, మనకు దక్కేది తక్కువే. మొత్తం ఎకోసిస్టమ్ ఇక్కడే అభివృద్ధి చెందాలంటే ఆల్గరిథమ్స్ రాసే నిపుణుల్ని తయారుచేయాలి. క్వాంటమ్ కంప్యూటింగ్‌ను వినియోగించగల రంగాల కంపెనీలను రప్పించాలి. అమరావతిలో విట్, ఎస్ఆర్ఎం, అమృతతో పాటు చుట్టుపక్కల విజ్ఞాన్, కేఎల్, పీబీ సిద్ధార్థ తదితర యూనివర్సిటీలున్నాయి. వీటిని డ్రగ్ డిస్కవరీ, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లుగా అభివృద్ధి చేయొచ్చు. అమరావతి కొత్తగా నిర్మిస్తున్న నగరం కాబట్టి, అనుకూలతలు ఎక్కువ. బెంగళూరు, హైదరాబాద్‌లా ట్రాఫిక్ సమస్యలు, భూముల కొరత వంటి సవాళ్లు లేవు. యువత ఎక్కువగా ఉన్నందున కొద్ది ప్రయత్నంతో నిపుణులను తయారుచేయొచ్చు

# బిజెపికి రాజాసింగ్ రాజీనామా..!?
## అసలు కారణమేంటి!?



తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు రసవత్తరంగా మారుతున్నాయి.. రాష్ట్రంలో కాషాయం జెండా ఎగరవేస్తామని ధీమా పలికిన వాళ్లే ఆ పార్టీకి రాజీనామా పేరుతో లవ్ లెటర్ రాసి ఇస్తున్నారు... ఇంతకీ ఈ విషయం ఎవరి గురించి చెప్తున్నానో మీ అందరికీ తెలుసు.. తాజాగా రాజాసింగ్ బిజెపి పార్టీకి రాజీనామా చేసి స్వీట్ కామెంట్ చేశాడు.... తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని అధికారంలో తీసుకురావడానికి వద్దన్నవాళ్లే ఆ పార్టీలో పెద్దపెద్ద నాయకులుగా చలామణి అవుతున్నారని ఇక మేము కష్టపడి ఏం ఉపయోగం అంటూ నిరుత్సాహాన్ని తెలుపుతూ ఆ పార్టీకి లవ్ లెటర్ ఇస్తున్నాను మీ పార్టీ కో దండం మీకో దండం అంటూ సెటైరికల్ కామెంట్ చేశాడు.

**జయభేరి, హైదరాబాద్ :**

బిజెపి పార్టీ క్రమశిక్షణకు మారుపేరు అని వారు చేసే ప్రచారంలో మనకు అర్థమయ్యేలా ప్రచారం చేస్తున్నారు. మరి ఆ క్రమశిక్షణ చనిపోయిందా అంటే...!? అంతేకాకుండా బీజేపీ లోని మహిళలకు కూడా రక్షణ లేకుండా పోతుందా? ఇటీవల మీడియాలో బిజెపి పార్టీ మీద ఘాటుగా విమర్శలు చేసిన మహిళ నేతలు కూడా సోషల్ మీడియాలో వారు మాట్లాడిన మాటలు చెక్కర్లు కొడుతున్నాయి... నిజానికి బిజెపి పార్టీ గత కొన్నేళ్లుగా కేంద్రంలో అధికారాన్ని చలాయించుకుంటూ భారతదేశానికి మేమే సరైన రక్షణ కర్తగా పని చేస్తున్నామన్న రాజకీయ మాటలను జనం వింటూ ఆ పార్టీని గెలిపిస్తూ వస్తున్నారు..

కానీ ఇదంతా గతం.. మరి ఇప్పుడు వర్తమానం లో బీజేపీ పతనం రాజాసింగ్ తో మొదలు కాబోతుందా!? బిజెపిలో ఎందరో సీనియర్ నేతలు ఉన్నప్పటికీ వారు నోరు మెదపకుండా పార్టీకి కట్టుబడి అనిగిమనిగి ఉంటున్నారు. కానీ రాజాసింగ్ దుందుడు కు స్వభావం కలిగిన వారు.. 2014 నుంచి బిజెపిలో కార్యకర్తగా ఎదిగి బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చిన రాజసింగ్ అంతగా నిరుత్సాహం తన మనసులో ఏమి నిండుకుందో తెలియదు గానీ, బిజెపి పార్టీకి రాజీనామా లెటర్ ని సమర్పించాడు... తెలంగాణ రాష్ట్రంలో బిజెపి నేతల తీరు ఒకసారి పరిశీలిస్తే... మునుడికి మొన్న ఎమ్మెల్యే రఘునందన్ కి భారీ సెక్యూరిటీ కావాలని తనపై హత్య ప్రయత్నం జరుగుతోందని కోర్టుకు విన్నవించుకుంటే కోర్టు ఎమ్మెల్యేకు రక్షణను కల్పించింది... నిజానికి అతని ఎందుకు చంపాలి అనుకున్నారు ఏమో మీడియాలో ఇంతవరకు ఎవరు పంచుకోలేదు... ఇక బిజెపిలో తనదైన ప్రత్యేక ఆకర్షణతో నిలుస్తున్న వ్యక్తి ఈటల రాజేందర్.. విద్యార్థి దశ నుంచి కమ్యూనిజం భావజాలంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఈటెల రాజేందర్ బిజెపిలో ఎలా మసకగలుగుతున్నాడో ఎవరికి అర్థం కావడం లేదు. ఇప్పుడు రాజాసింగ్ రాజీనామాతో బీజేపీ పూర్తిగా ఖాళీ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయా అనే సందేహం ప్రతి ఒక్కరిలో ఆసక్తి చూపిస్తోంది. గతం ఎంతో ఘనకీర్తి అని చెప్పుకోవడానికి బిజెపి పార్టీ మనుగడ తెలంగాణ రాష్ట్రంలో ఉండబోతుందా!? రాజాసింగ్ మరింతకి ఏ పార్టీలోకి వెళ్తాడు? స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తాడా? అన్న అనేక సందేహాలు ఇప్పుడు రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. గత కొంతకాలంగా రాజాసింగ్ ప్రతి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని తాను చేసే ప్రతి ఒక్క కామెంట్ వల్ల పార్టీకి చెడ్డ పేరు వస్తుంది అని తెలిసిన పార్టీ కాస్త సస్పెండ్ చేస్తూ మళ్ళీ కొంతకాలం తర్వాత మళ్లీ పార్టీలోకి తీసుకుంటూ వస్తోంది. కానీ ఈసారి ఏకంగా రాజాసింగ్ ఆ పార్టీకే రాజీనామా చేయడం పాతబస్తీలో మజ్లిస్ పార్టీకి బలం చేకూరే అవకాశాలు తానే కల్పించాడా అన్న సందేహం కలగక మానదు..!?





**కడారి శ్రీనివాస్**
సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, కవి, గాయకుడు, రచయిత, సామాజిక ఉద్యమకారులు

రాజాసింగ్ మనసు అంతగా గాయపడిన విషయం ఏంటో తెలియదు గానీ పార్టీలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి ఫలానా వాళ్లే అడ్డం పడుతున్నారు అని చెప్పాడే కానీ ఎవరు వాళ్ళు అన్న మాట పెదవి దాటనీయలేదు.. ఇక బిజెపి పార్టీలో కేంద్ర మంత్రి పదవిని అనుభవిస్తున్న బండి సంజయ్ తెలంగాణ రాష్ట్రంలో ఈమధ్య వార్తల్లోకి ఎక్కిన దాఖలాలు కనిపించడం లేదు. ఇప్పటికే బీజేపీ పార్టీలో కార్యకర్త స్థాయి నుంచి నాయకుడిగా ఎదగాలనుకున్న కార్యకర్తలు చాలామంది వరుస క్రమంలో ఉన్నారు.. వాస్తవానికి త్వరలో రాబోతున్న స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారం దక్కించుకుంటుందా లేదంటే కుటుంబ తగాదాల్లో మునిగి అధికారాన్ని కోల్పోతుందా ?

అన్న సందేహం బిజెపి కార్యకర్తలకు భయాందోళనలు సృష్టిస్తోంది. రాజాసింగ్ రాజీనామాతో బిజెపి తమతప్పులు తెలుసుకొని సరైన దారిలో తెలంగాణ రాష్ట్రంలో అధికారం దక్కించుకోవడానికి కృషి చేస్తుందా? లేదంటే పార్టీలో ఇలాంటి వాళ్లు వస్తూ ఉంటారు పోతూ ఉంటారు అంటూ లైట్ గా తీసుకుంటుందా? రాజాసింగ్ రాజీనామా వల్ల బీజేపీ నష్టానికి వచ్చే నష్టం ఏమైనా ఉందా? అన్న రాజకీయ సమీకరణాలు ఇప్పటికీ ఆయా పార్టీలు ఆలోచనలు పడ్డాయి. రాజాసింగ్ ఏ పార్టీలోకి వస్తాడు అంటూ గాలాలు విసిరే పార్టీలు కూడా లేకపోలేదు. ఎంతైనా రాజాసింగ్ బిజెపి పార్టీకి నమ్మిన బంటుగా ఉన్న తనే రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రాదు అన్న సంకేతాన్ని చెప్పకనే చెప్పాడు...



# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శాంతియుత దీక్ష

- సంఘీభావ మద్దతు తెలిపిన ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశానుసారం రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి తాడూరి గగన్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మొన్నటి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ఉద్యమకారుల అంశం, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఇందుకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత దీక్షలకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం శ్రీకారం చుట్టడం జరిగింది, ఇందులో భాగంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈరోజు ఉప్పల్ నియోజకవర్గం, మేడ్చల్ జిల్లా పరిధిలోని ఉద్యమకారుల ఐక్యతే బలంగా ఈసీఐఎల్ చౌరస్తాలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణం వద్ద ప్రభుత్వానికి విన్నప ధోరణితో.. శాంతియుత దీక్షకు శ్రీకారం చుట్టగా ఇట్టి దీక్షకు సంఘీభావ మద్దతుగా ఉప్పల్ నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై దీక్షలో పాల్గొన్నారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉద్యమకాలకు ఇచ్చిన హామీలు 250 గజాలు ఇంటి స్థలం, 25 వేల పెన్షన్, ప్రతి ఉద్యమకారునికి గుర్తింపు కార్డు, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలలో 20% కోట, అలాగే ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు నేటి కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, నాటి జెఎసి ఉప్పల్ నియోజకవర్గం చైర్మన్, డి.ఎస్.ఎస్ నేషనల్ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, టిఆర్ఎస్ పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ, రహీం, మహేష్ గౌడ్, మనెమ్మ, కుమారస్వామి, సప్పిడి శ్రీనివాస్, కనకయ్య బిజెపి నాయకులు సీతారాంరెడ్డి మంజుల మద్దతు తెలుపుతూ నిలిచారు దీక్షలో కూర్చున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు దయానంద్, జానకి రెడ్డి, అనంతలక్ష్మి, జగన్ యాదవ్, జంగా సుదర్శన్, దొమ్మటి కిరణ్ కుమార్, భాను ప్రకాష్, శివకుమార్ నేత, రాంచందర్, రాజేందర్, ప్రభాకర్, ప్రసాద్, గణేష్, సందీప్ మహేశ్వరి, విజయ, ఉష, యాదలక్ష్మి యాదమ్మ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పార్కుల ఆధునీకరణకు కృషి చేస్తా..



**జయభేరి, ఎల్బీనగర్ :**

ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మన మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని అనిత నగర్‌లో, కాలనీ వాసులతో కలిసి మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీవాసులు వివిధ సమస్యలను ఎమ్మెల్యేకి వివరించారు. పార్కుల ఆధునీకరణ అవసరాన్ని సూచించారు. ఒక పార్క్ కాంపౌండ్ వాల్ కూలిపోయిన విషయం తెలియజేస్తూ, వెంటనే దానిని పునర్నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అంతేగాక బి.టి. రోడ్ల స్థానంలో బ్లాక్ టాప్ రోడ్లు వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాకాలంలో ఇంట్లోకి వరద నీరు ప్రవేశిస్తున్నదని, ఔట్‌లెట్ల లేమి కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్పందిస్తూ- - - పార్కుల ఆధునీకరణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రోడ్ల నిర్మాణం విషయంలో సంబంధిత అధికారులతో చర్చించి పనులు ప్రారంభించబడతాయని తెలిపారు. వర్షపు నీటి నిర్వహణ కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని వెల్లడించారు. నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పోచబోయిన జగదీష్‌యాదవ్, టంగుటూరి నాగరాజు, భాస్కర్ చారి, బాబూరావు, కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై భార్య ఆత్మహత్య



**జయభేరి, ఖమ్మం:**

ఖమ్మం రైల్వే జీఆర్పీ ఎస్ఐ రాణాప్రతాప్ భార్య రాజేశ్వరి (34) పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందింది. భర్త ఎస్ఐ రాణాప్రతాప్,అత్త మామ, భావ మానసిక వేధింపులు తాళలేక రాజేశ్వరి పురుగుల మందు తాగిందని బంధువుల ఆరోపణ. కొంతకాలంగా భర్త రాణాప్రతాప్, భార్య రాజేశ్వరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. ఇద్దరి మధ్య మనస్పర్థలతో రాజేశ్వరి తల్లిదండ్రులు వద్ద ఉంటోంది. ఇటీవలే రాజేశ్వరి అత్త కాలు విరగటంతో అత్తగారింటికి వచ్చింది. ఈ నెల 26 వతేదిన అత్త ఇంట్లో గొడవ జరిగి తల్లిగారింటికి వెళ్ళి పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేసింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. భర్తతో పాటు అత్త, మామ, బావ వేధింపుల తట్టుకోలేక ఆత్మ హత్య చేసుకుందని రాజేశ్వరి తల్లిదండ్రులు అంటున్నారు. ఎస్ఐ రాణాప్రతాప్ తో రాజేశ్వరికి 8 ఏళ్ళ క్రితం వివాహం జరగ్గా వారికి కుమారుడు కుమార్తె ఉన్నారు. ట్రైని ఎస్ఐగా ఉన్నప్పుడే ఖమ్మం పట్టణంలో ఓ షపు ఓనర్ ని గన్ తో ఎస్ఐ రాణాప్రతాప్ బెదరించాడు.

**ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉద్రిక్తత..**

ఎస్సై రాణా ప్రతాప్ తండ్రి రామచంద్రయ్య పై ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్ద దాడికి దిగిన మృతురాలు బంధువులు పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువురు కుటుంబాలకు నచ్చచెప్తూతూ రామచంద్రయ్యను బయటికి పంపించేశారు..

ప్రభాత
జయభేరి
సినిమా
06
01-07-2025
మంగళవారం
jayabheridaily.com



# ఎన్టీఆర్‌ని దిల్ రాజు ఎలా పిలుస్తాడో తెలుసా..

టాలీవుడ్ ప్రముఖ నిర్మాతలలో దిల్ రాజు ఒకరు.ఆయన నిర్మాణంలో వచ్చిన గేమ్ ఛేంజర్ చిత్రం బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. దీంతో ఇప్పుడు ఆయన నితిన్ హీరోగా రూపొందిన తమ్ముడు మూవీపై అంచనాలు పెట్టుకున్నాడు. తమ్ముడు చిత్రం నితిన్, డైరెక్టర్ వేణు శ్రీరామ్ కాంబినేషన్ లో రూపొందగా, ఈ చిత్రం జులై 4న విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రమోషన్స్ స్పీడ్ పెంచారు. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా దిల్ రాజు నితిన్ మధ్య ఓ ప్రత్యేక ఇంటర్వ్యూ జరగగా, ఈ ఇంటర్వ్యూలో ఆసక్తికరమైన విషయాలు వెలుగుచూశాయి.
ఈ ఇంటర్వ్యూలో నితిన్, ఇతర హీరోలతో ఉన్న అనుబంధాల గురించి దిల్ రాజును ప్రశ్నించాడు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ గురించి ప్రస్తావన రాగా, దిల్ రాజు సంతోషంగా స్పందిస్తూ .. తారక్‌కి నేను 'నాన్న' అని పిలుస్తాను. మా బంధం అంత స్నేహపూర్వకంగా ఉంటుంది. 'బృందావనం' సినిమా సమయంలో కొడాలి నాని ఎన్టీఆర్‌ను 'నాన్న' అని పిలిచేవాడు. అది నన్ను ఎంతగానో ఆకట్టుకుంది. అప్పటి నుంచే నేనూ తారక్‌ను 'నాన్న' అని పిలవడం మొదలుపెట్టాను. తారక్ కూడా 'అన్న' అని పిలుస్తాడు" అని చెప్పుకొచ్చారు దిల్ రాజు. ఇంతకుముందు ఎన్టీఆర్.. దిల్ రాజు బ్యానర్‌లో "బృందావనం" (2010), "రామయ్య వస్తావయ్యా" (2013) వంటి చిత్రాల్లో నటించి విజయాలు అందుకున్నారు. భవిష్యత్తులో మీ బయోపిక్ తీసే అవకాశముందా? అని నితిన్.. దిల్ రాజుని ప్రశ్నించగా, దానికి ఆయన ఆసక్తికర సమాధానం అందించారు . ఎందుకు లేదు.. కచ్చితంగా కావాల్సిన కంటెంట్ ఉంటుంది. నేను దాదాపు 30 ఏళ్లకు పైగా ఇండస్ట్రీలో ఉన్నాను. ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొంటూ ఈ స్థాయికి వచ్చాను అని దిల్ రాజు చెప్పుకొచ్చారు. ఒకవేళ బయోపిక్ తీస్తే హీరోగా ఎవరైతే సెట్ అవుతారని నితిన్ అడగ్గా, దానికి దిల్ రాజు ఇంట్రెస్టింగ్ ఆన్సర్ ఇచ్చారు. 'చాలామంది నితిన్ నీ తమ్ముడిలా ఉంటారని చెబుతారు. అది నువ్వు ఒక్కడివే అని నాకు అనిపిస్తోంది' అని చెప్పుకొచ్చాడు. దీంతో నితిన్ స్మైల్ ఇస్తూ నెక్స్ట్ క్వశ్చన్ కు వెళ్లిపోయాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ గా మారింది.

# ఎల్లమ్మ జాతరకు రంగం సిద్ధం



షూటింగ్ ఇంకా మొదలుకాలేదు. నటీనటులెవరో పూర్తిగా ఖరారు కాలేదు. హీరో నితిన్ అంటున్నారు. హీరోయిన్‌గా కీర్తి సురేశ్ ఖరారైందంటున్నారు. అధికారికంగా మాత్రం ఇప్పటివరకూ ఏ ప్రకటనా రాలేదు. కానీ.. 'ఎల్లమ్మ' సినిమాపై అంచనాలు మాత్రం ఆకాశంలో ఉన్నాయి. వేణు యల్దెండి దర్శకత్వం వహించనున్న ఈ సినిమా షూటింగ్ త్వరలో మొదలు కానుంది. నిర్మాత దిల్‌రాజు 'బలగం' సినిమాకోసం వేణుకు లిమిటెడ్ బడ్జెట్ మాత్రమే ప్రొవైడ్ చేశారు. కానీ 'ఎల్లమ్మ'కు మాత్రం అన్ లిమిటెడ్ బడ్జెట్ అంటున్నారట. ఆ కథను దిల్ రాజు అంత నమ్మారన్నమాట. రంగస్థల కళాకారుల నేపథ్యంలో ఓ గ్రామదేవత చుట్టూ ఈ కథ నడుస్తుందని సమాచారం. దర్శకుడు బలగం వేణు.. ఈ సినిమా విషయంలో పగడ్బందీగా వ్యవహరిస్తున్నారని ఇన్‌సైడ్ టాక్.
తన కథ, కథనాలు ఏ మాత్రం బయటకు పొక్కకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారట బలగం వేణు. షూటింగ్ మొదలయ్యాక లొకేషన్‌లో సెల్ ఫోన్లు కూడా ఉండటానికి వీల్లేదని తన టీమ్‌కు హుకుం జారీ చేశారట. స్క్రిప్ట్ విషయంలో వేణు చాలా సంతృప్తితో ఉన్నారని, త్వరలోనే షూటింగ్ మొదలు పెట్టబోతున్నారని సమాచారం. ఇదిలావుంటే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో హీరో నితిన్ 'ఎల్లమ్మ' గురించి మాట్లాడారు ' ఎంత ఎఫర్ట్ పెడితే అంత పేరు తెచ్చిపెట్టే కథ 'ఎల్లమ్మ'. ఇందులో హీరోగానో, స్టార్‌గానో కాక ఒక నటుడిగా పనిచేస్తున్నా.' అని చెప్పారు. ఈ చిత్రానికి సాయిమాధవ్ బుర్రా సంభాషణలు రాస్తున్న విషయం తెలిసిందే. మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు తెలియాల్సివుంది.



# క్లాసికల్ డ్యాన్సర్.. కరాటేలో బ్లాక్ బెల్ట్..


16 ఏళ్ల వయసులోనే మోడలింగ్ లో కెరీర్ ప్రారంభించింది. ఆ తర్వాత సినిమాల్లోకి కూడా అడుగు పెట్టింది. తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ భాషా చిత్రాల్లో నటించింది. తన అందం, అభినయంతో తిరుగులేని హీరోయిన్ గా క్రేజ్ సొంతం చేసుకుంది. అన్నట్లు ఈ ముద్దుగుమ్మ క్లాసికల్ డ్యాన్సర్. భరతనాట్యంలో శిక్షణ పొందింది. అలాగే కరాటేలో బ్లాక్ బెల్ట్ ఛాంపియన్ కూడా. ప్రస్తుతం ఈ స్టార్ హీరోయిన్ వయసు 49 ఏళ్లు. అయినా అదే అందం, క్రేజ్. ఈ బ్యూటీకి నేటికీ డిమాండ్ ఉంది. ఫిట్‌నెస్ పరంగా ఆమె అందరికీ రోల్ మోడల్. ఇక ఎప్పటి నుంచో సినిమాలు చేస్తోన్న ఈ మంగళూరు బ్యూటీకి వేలాది కోట్ల ఆస్తులున్నాయి. ఇప్పటికీ నటిగా ఓ వెలుగు వెలుగుతోన్న ఈ సొగసరి ఎవరో గుర్తు పట్టారా? తను మరెవరో కాదు శిల్పా శెట్టి. ఆదివారం (జూన్ 08) ఆమె పుట్టిన రోజు. ఈ సందర్భంగా పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు ఈ బ్యూటీకి బర్త్ డే విషెస్ చెబుతున్నారు.
తన పుట్టిన రోజును పురస్కరించుకుని శిల్పా శెట్టి తన ఇన్‌స్టా గ్రామ్ ఖాతాలో ఒక ఎమోషనల్ పోస్ట్ షేర్ చేసింది. చిన్నప్పటి నుంచి స్టార్ హీరోయిన్ గా తాను ఎదిగిన తీరును మరోసారి గుర్తుచేసుకుంది. ఈ సందర్భంగా వివిధ సందర్భాల్లో దిగిన ఫొటోలను అందరితో పంచుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరలవుతున్నాయి. వీటిని చూసి నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. శిల్పా శెట్టికి బర్త్ డే విషెస్ చెబుతున్నారు. శిల్పా శెట్టి బాలీవుడ్‌లో అనేక సూపర్ హిట్ సినిమాల్లో నటించింది. తెలుగులోనూ సాహస వీరుడు సాగర కన్య, ఆజాద్,వీడెవడండి బాబూ తదితర సినిమాల్లో నటించింది. ఇప్పుడు ఆమె ధ్రువ సర్జా 'కెడి' సినిమాలో సత్యవతి పాత్రను పోషిస్తోంది. శిల్పా శెట్టి పుట్టినరోజు సందర్భంగా, 'కెడి' చిత్ర బృందం సోషల్ మీడియాలో ఒక వీడియోను షేర్ చేసి ఆమెకు శుభాకాంక్షలు తెలిపింది. అభిమానులు ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. శిల్పా శెట్టికి ఇప్పుడు సుమారు 49 సంవత్సరాలు. అందం, ఫిట్‌నెస్ విషయంలో కుర్ర హీరోయిన్లకు పోటీ ఇస్తోందీ అందాల తార.



# ఎల్లోరా శిల్పంలా మెరిసిన మీనాక్షి..

మీ నాక్షి చౌదరి. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది. హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. మీనాక్షి చౌదరి. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది. హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. ఆ తర్వాత అడివి శేష్ సరసన 'హిట్2'లో చేసింది. కెరీర్ బిగినింగ్ లో కాస్త స్లోగా సినిమాలు చేసిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకుపోతుంది. కెరీర్ స్టార్టింగ్ లోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలో నటించే అవకాశం అందుకుంది. మహేష్ బాబు నటించిన గుంటూరు కారంలో నటించి మెప్పించింది. ఇవి కాక విశ్వక్ సేన్, వరుణ్ తేజ్, దుల్కర్ సల్మాన్ హీరోలుగా నటిస్తున్న సినిమాల్లో నటించి మెప్పించింది. రీసెంట్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్ అందుకుంది. వెంకటేష్ హీరోగా వచ్చిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మీనాక్షి క్రేజ్ డబుల్ అయ్యింది. ఈ సినిమాలో తన నటనతో ఆకట్టుకుంది. తెలుగు తమిళ్ లో అవకాశాలు అందుకుంటుంది ఈ వయ్యారి భామ. ఇటీవలే కొన్ని తెలుగు సినిమాలను ఓకే చేసింది. ఇవికాక పలు తమిళ సినిమాలు కూడా షూటింగ్ దశలో ఉన్నాయి. మొత్తానికి ఈ బ్యూటీ కొన్నాళ్లు తెలుగు ఇండస్ట్రీలో తన ముద్ర వేస్తుందన్న విషయం మాత్రం వాస్తవం. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే మీనాక్షి తన గ్లామరస్ ఫొటోలతో కుర్రకారును కట్టిపడేస్తుంది. ఓ వైపు చీరకట్టులో సంప్రదాయంగా మెరుస్తూనే మరో వైపు మోడ్రన్ డ్రస్సుల్లో మెరుస్తుంది. తాజాగా ఇలా ఎల్లో కలర్ డ్రస్ లో అదరగొట్టేసింది. ఈ ఫోటోలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు.

# కుబేరలో నాగార్జున భార్య బయట ఎలా ఉందో చూస్తే అవాక్కవుతారు..!



టాలీవుడ్ దర్శకుడు శేఖర్ కమ్ముల తెరకెక్కించిన తాజా చిత్రం 'కుబేర' ఇటీవల రిలీజ్ అయిన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర సందడి చేస్తోంది. ఈ సినిమాలో అక్కినేని నాగార్జున, ధనుష్, రష్మిక మందన్న లీడ్ రోల్స్‌లో నటించారు. ఎమోషనల్ కంటెంట్‌గా రూపొందిన ఈ చిత్రాన్ని పాన్ ఇండియా భాషల్లో విడుదల చేశారు. చిత్రానికి మంచి ఆదరణ లభించింది. అయితే ఈ మూవీకి తమిళంలో కన్నా తెలుగులో ఎక్కువ ఆదరణ దక్కడం విశేషం. ధనుష్ లాంటి యాక్టర్ ఉన్నా కూడా ఈ సినిమాను అక్కడి ప్రేక్షకులు ఎందుకో తిరస్కరించారు. ధనుష్ లాంటి స్టార్ నటుడు ఈ సినిమాలో ఉండడంతో అక్కడి వారికి ఈజీగా కనెక్ట్ అవుతుందని భావించామని.. కాని ఫలితం చూసి తాము ఏ విషయంలో తప్పు చేశామో తెలుసుకోవాల్సిన పరిస్థితి ఉందని శేఖర్ కమ్ముల ఓ సందర్భంలో చెప్పుకొచ్చారు.
ధనుష్ బిచ్చగాడిగా నటించిన తీరు, ఒక పేదవాడి నుంచి ధనవంతుడిగా మారే ప్రయాణం, శేఖర్ కమ్ముల నరేటివ్ స్టైల్ ఈ సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సినిమాలో అక్కినేనీ నాగార్జున కీలక పాత్రలో కనిపించి, మరోసారి తన నటనతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేశారు. అయితే నాగార్జున భార్యగా సినిమాలో కనిపించిన ఆ చిన్నదాని పాత్ర గుర్తుందా? నటన పరంగా కొంత సమయం మాత్రమే స్క్రీన్‌పై కనిపించినా, తన నటనతో ప్రత్యేకంగా గుర్తింపు తెచ్చుకుంది. ఆమె ఎవరో తెలుసా?
పేరు సునయన కాగా, తెలుగు ప్రేక్షకులకి కొత్తేమి కాదు.
2005లో వచ్చిన 'సంథింగ్ స్పెషల్' సినిమాతో టాలీవుడ్‌లో పరిచయమైన ఈ ముద్దుగుమ్మ ఆ తరువాత '10th క్లాస్' సినిమాతో ఆకట్టుకుంది. అయితే తమిళ్ ఇండస్ట్రీలో ఎక్కువగా సినిమాలు చేసిన ఈ బ్యూటీ, అడపాదడపా తెలుగులోనూ కనిపిస్తూ ఆకట్టుకుంటోంది. ఇటీవల 'రాజరాజ చోర' సినిమాలోనూ మంచి పాత్ర చేసింది. ఇప్పుడు 'కుబేర' సినిమాలో నాగార్జున భార్యగా నటించి తన నటనతో మెప్పించింది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే సునయన, తన అందమైన ఫోటోలతో నిత్యం అభిమానులను ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఆమె ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కుబేరలో సునయనకి బయట సునయనకి పొంతనే లేదుగా అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. **Cell: 9391 544 889**. **RNI No: TGTEL/25/A0314**. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com